699) దేసాక్షి / కానడ

ప|| కానరు నాలుగుకరములవానిని | శ్రీనాథుండని చేరగవలదా ||

*************************************************************************************



*************************************************************************************

చ|| ఘనచక్రముతో గరుడనినెక్కక | కినిసి మెరయు నలకృష్ణునివి |
ఘనులై ఇప్పటికాలపుమనుజులు | మునుపు విష్ణుడను మొక్కగవలదా ||

చ|| కులదేవతలకు భయములు మాన్పుచు | అలవిశ్వరూపమైనపుడు |
చలము మాని యచ్చటికౌరవులును | తెలిసి దేవుడని కొలువగవలదా ||

చ|| చెప్పినయితడే శ్రీవేంకటమున | యెప్పుడు వరములు ఇయ్యగను |
తప్పక యీతని దాసులవలెనే | యిప్పటివారలె యెరగగవలదా ||